రైతులకు సాగునీరందించమే లక్ష్యం

● ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్‌లో మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే వీరేశం

దేవరకొండ రూరల్ : వడ్త్యాతండాలో మొక్కకు నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కట్టంగూర్/ కేతేపల్లి, ఆగస్టు 6 : నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాలు పూర్తిగా నిండడంతో ఆ నీటిని అయిటిపాముల రిజర్వాయర్‌లోకి మళ్లించి రైతాంగానికి సాగునీరందిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కట్టంగూర్, కేతేపల్లిలోని క్రీడాప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం కేతేపల్లిలో 48 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి ఆయా మండలాల్లో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి కోటేశ్వర్‌రావు, ఎంపీడీఓలు పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

● దేవరకొండరూరల్ /మాల్: దేవరకొండ మండలం వడ్త్య తండా, చింతపల్లి మండలం తీదేడు గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలూనాయక్ పాల్గొని మొక్కలు నాటారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనే బాధ్యత అందరిపై ఉందని ఆయన సూచించారు. అలాగే చింతపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 109 మంది లబ్ధిదారులకు రూ.39 లక్షల విలువైన చెక్కులు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆర్డీఓ శ్రీరాములు, మాజీ ఎంపీపీ జాన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లినర్సింహ, చింతపల్లిలో ఎంపీడీఓ సుజాత, తాసీల్దార్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ కొండూరు భవానీపవన్‌కుమార్, మాజీ జడ్పీటీసీ హరినాయక్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, మాజీ ఎంపీటీసీ దోతిరెడ్డి పాల్గొన్నారు.

● నిడమనూరు : మండల వ్యాప్తంగా పంచాయతీల్లో వాటర్ ట్యాంకులను శుభ్రం చేశారు. తాగు నీటి నాణ్యతను గుర్తించేందుకు ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకుల వద్ద నీటి పరీక్షలు చేపట్టారు. అనంతరం పంచాయతీల్లో మొక్కలు నాటారు. ఎంపీడీఓ బోనగిరి రమేశ్ వెంకటాపురంలో కార్యక్రమాలను పరిశీలించారు. తాసీల్దార్ జంగాల కృష్ణయ్య పాల్గొన్నారు.

● అడవిదేవులపల్లి :గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత అని అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేయించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకుఅవగాహన కల్పించారు. అనంతరం యూనిఫాంలు పంపిణీచేసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, ఎంపీడీఓ కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

మహనీయుడు జయశంకర్‌సార్

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
● జిల్లా వ్యాప్తంగా జయశంకర్ సార్ జయంతి

మిర్యాలగూడ, ఆగస్టు 6: తెలంగాణ సాధన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన జయశంకర్‌సార్ విగ్రహాన్ని ఆయన మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో..

మిర్యాలగూడ : పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రొఫెసర్‌జయశంకర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటులో జయశంకర్‌సార్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆగ్రోస్ రాష్ట్ర మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.మోసిన్‌అలీ, మండలాల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, మాజీ జడ్పీటీసీ ఆంగోతు లలితాహాతీరాంనాయక్, నాయకులు పాల్గొన్నారు.

● మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని బకల్‌వాడీ ప్రభుత్వ పాఠశాలలో జయశంకర్‌సార్ విగ్రహానికి హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

● దామరచర్ల: మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ఐ సురేందర్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

● చందంపేట(దేవరకొండ): స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం కోశాధికారి కూరెళ్ల కృష్ణాచారి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

● నకిరేకల్ : నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల హెచ్ఎం డాక్టర్ బెల్లి యాదయ్య, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం, అక్కెనపల్లి జడ్పీహెచ్ఎస్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీఓ సుధాకర్, ఏపీఓ యాదయ్య, హెచ్ఎం, ఉపాధ్యాయులు ఏపీఎం శ్రీదేవి పాల్గొన్నారు.

● త్రిపురారం : స్థానిక ఎంపీడీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి ఎంపీడీఓ విజయకుమారి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఏపీఓ శ్యామల, ఏపీఎం అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

● తిరుమలగిరి(సాగర్): మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇన్‌చార్జి తాసీల్దార్ అనిల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

● రామగిరి : నల్లగొండలోని ఎంజీయూలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, ఎన్‌జీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ పి.సురేశ్‌బాబు జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

● చిట్యాల : స్థానికఎంపీడీఓ కార్యక్రమంలో. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. పెద్దకాపర్తిలోలో ఎంపీఓ సత్యనారాయణ, మాజీ సర్పంచులు మర్రి జలంధర్‌రెడ్డి, కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● శాలిగౌరారం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సూపరిటెండెంట్ సుందరయ్య, ఎంపీఓ పద్మ, ఈసీ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమావత్ నాగేశ్వర్‌రావు, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, శివప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసాచారి, సయ్యద్ నజీరోద్దీన్, వెంకటయ్య పాల్గొన్నారు.

● హాలియా : మండలంలోని చల్మారెడ్డిగూడెం గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో జయశంకర్‌సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లిల్లీథెరిస్సా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో జయశంకర్‌సార్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

నల్లగొండ పోలీస్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పోలీసులు

ఎంజీయూనివర్సిటీలో నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి

డిండి ఎత్తిపోతలకు నిధులు కేటాయించాలని 9న సదస్సు

చిట్యాల, ఆగస్టు 6 : డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ ఆమోదించి, నిధులు కేటాయించాలని కోరుతూ ఈ నెల 9న నల్లగొండలో సదస్సును నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు బొంతల చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం చిట్యాలలో నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో వారు మాట్లాడారు. జీఓఎంఎస్ నంబర్ 107 ద్వారా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న డిండి ఎత్తిపోతల పథకంతో దేవరకొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు సాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శ్రీశైలం, జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా నా యొక్క క్షయింట్ అయిన శ్రీ మారేపల్లి చంద్రకళ, భర్త ప్రభాకర్‌రెడ్డి, వ:65, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం.28-976, రోడ్ నెం.5, విద్యానగర్, మిర్యాలగూడ. తెలంగాణ వారి సూచనలు మేరకు సమస్త ప్రజానీకముకు తెలియజేయునది ఏమనగా,
నా యొక్క క్షయింటుకు సూర్యాపేట టౌన్ మరియు మండలం & సూర్యాపేట జిల్లా సూర్యాపేట మున్సిపల్ పరిధిలో గల మండల పరిషత్ చిన్నెంల రెవిన్యూ గ్రామ కుడకుడ శివారులో గల సర్వే నెం.414/ఎ/1/1/1ఇ లో ప్లాట్ నెం.7, ఖాళీ స్థలం గల దాని విస్తీర్ణము చ.గ.198-19ఇు గల ఖాళీ స్థలం ఆమే పేరుతో సూర్యాపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిష్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజు నెం.1883/2022 ద్వారా ఆమేకు సంక్రమించియున్నది నా యొక్క క్షయింటు తన పనుల నిమిత్తం తేది:19-07-2024న సుమారు ఉదయం 10 గంటల సమయంలో నల్లగొండకు వెళ్ళినారు. అక్కడ నాగార్జున కాలనీ ఏరియాలో బైక్‌పై ప్రయాణించు సమయంలో పైన ఉదహరించిన ఆస్తికి సంబంధించిన (ఒరిజినల్ దస్తావేజు) విక్రయ దస్తావేజు నెం.1883/2022 పోగొట్టుకొనియున్నారు. అట్టి దస్తావేజులు నాయొక్క క్షయింటు అయిన శ్రీ మారేపల్లి చంద్రకళ గారు ఏదేని బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకు గాని, వ్యక్తులకు గాని, ఏ విధమైన తాకట్టు గాని కుదవ పెట్టుట గాని చేసియుండలేదు.
ఇట్టి దస్తావేజు ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సంక్రమించియున్న పక్షంలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు సంబంధిత ఆధార ప్రతులతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి (7) రోజులలో తెలుపుకొనగలరు. దాఖలాల వచ్చిన ఆక్షేపణలు నాయొక్క క్షయింటును ఏ విధంగా కూడా బాధ్యతను చేయజాలవు. అజ్ఞాతరములు తెలియజేయవలసిన చిరునామా.
సం/- షేక్ కరీముల్లా, అడ్వకేట్
సాయి అపార్ట్‌మెంట్ ఎదురుగా,
భవాని నగర్, కోదాడ, సూర్యాపేట జిల్లా.
సెల్:9705178603

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
TMB Tamilnad Mercantile Bank Ltd — Be a step ahead in life
మిర్యాలగూడ బ్రాంచి గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.19-82, రెడ్డి కాలనీ, 1వ ఫేజ్ సాగర్ రోడ్, మిర్యాలగూడ-508207,
ఫోన్ నెం.08689-231366, మొబైల్: 9908077366.
ఇమెయిల్ ఐడి: miryalguda@tmbank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.
రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులు: 1. శ్రీ బోడ సక్రు తండ్రి బోడ చండ్యా, 2. శ్రీమతి బోడ విజయ భర్త బోడ సక్రు నుండి తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, మిర్యాలగూడ బ్రాంచికు ఉన్న బకాయి 31-07-2024 నాటికి రూ.13,37,842.50 (పదమూడు లక్షల ముప్పై ఏడు వేల ఎనిమిది వందల నలభై రెండు రూపాయల యాభై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, మిర్యాలగూడ శాఖ, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన 22-08-2024న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర: రూ.10,00,000/- (పది లక్షల రూపాయలు మాత్రమే) మరియు బయానా: రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)
వేలం ప్రదేశం: తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, మిర్యాలగూడ బ్రాంచి గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం. 19-82, రెడ్డి కాలనీ, 1వ ఫేజ్ సాగర్ రోడ్, మిర్యాలగూడ-508207.
వేలం అమ్మకం తేది మరియు సమయం: 22-08-2024 మ. 3.00 గం.
ఆస్తి వివరణ: శ్రీ బోడ సక్రు తండ్రి బోడ చండ్యా పేరున కలిగి ఉండి, మిర్యాలగూడ, బొట్యానాయక్ తండా, గూడూరు క్యాంప్ రోడ్, ప్లాట్ నెం.35, మారుతి టౌన్ షిప్స్, సర్వే నెం.326, 327, 328, 329, 330 మరియు 331 వద్ద 200 చ.గజాలు విస్తీర్ణం నివాస ఖాళీ భూమి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.34, దక్షిణం: 33 అ.వెడల్పు రోడ్, తూర్పు: 33 అ.వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.36.
గమనిక 1) అమ్మకం ప్రకటన వెబ్‌సైట్ (www.tmb.in)లో కూడా అప్‌లోడ్ చేయబడినవి/ప్రచురించబడినవి. వేలం నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ www.tmb.in/miryalaguda branchను దర్శించండి.
2) రుణగ్రహీతలు మరియు హామీదారులు సదరు రుణ మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున SARFA ESI చట్టం క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 8(6) క్రింద ముందస్తు అమ్మకం ప్రకటనను సెక్యూర్డ్ క్రెడిటార్ ఇంతకుముందే జారీచేశారు.
అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (www.tmb.in)లో ఇచ్చిన లింక్‌ను రిఫర్ చేయండి.
ప్రదేశం: మిర్యాలగూడ — అధీకృత అధికారి
తేది: 01-08-2024 — తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, మిర్యాలగూడ శాఖ తరపున

జిల్లా అదనపు కలెక్టర్/చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నల్లగొండ జిల్లా
తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ: నల్లగొండ

టెండరు ప్రకటన

జిల్లాలోని (12) సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు/కళాశాలల కొరకు అనగా 1.కొండమల్లేపల్లి, 2.నకిరేకల్ (బాలికల) 3.గంధవారిగూడెం (నల్లగొండ) 4.డిండి, 5.కట్టంగూర్ (నార్కెట్‌పల్లి) చిన్న నారాయణపురం), 6.నిడమనూరు (రామానంద తీర్థ ఇంజనీరింగ్ కాలేజీ, నల్లగొండ) 7.తిప్పర్తి (రామానంద తీర్థ ఫార్మసీ కాలేజీ, నల్లగొండ) 8.అనుముల (పోప్ పాల్ జూనియర్ కాలేజి, నల్లగొండ) 9.చందూర్ (డోన్ బోస్కో అకాడమీ, SLBC, నల్లగొండ) 10.నకిరేకల్ (బాలుర) (చెర్వుగట్టు) 11.మిర్యాలగూడ మరియు 12. నల్లగొండ డిగ్రీ కాలేజీ, నల్లగొండ (చెర్లపల్లి) కొరకు 2024-25 విద్యా సంవత్సరమునకు 1.కేటరింగ్ కాంట్రాక్ట్ (స్కూలు వారీగా) 2.స్టూడెంట్స్ అండ్ ఆఫీస్ స్టేషనరీ (జిల్లా మొత్తానికి) 3.ల్యాబ్ కన్సూమబుల్స్ (జిల్లా మొత్తానికి) 4.నాన్ తెలుగు అకాడమీ రిఫరెన్స్ టెక్స్ట్ బుక్స్ (కేవలం నల్లగొండ డిగ్రీ కాలేజీ)లకు గాను ఆసక్తిగల టెండర్ దారుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

టెండరు ఫారము కొనుగోలు/ పొందే సమయము	08-08-2024, 10 AM 14-08-2024 4 PM (ఆఫీస్ పని వేళలలో)	ఆసక్తి గల టెండరు దారులు కేటరింగ్ కొరకు Rs.2000/-, DD (SBI Bank Only) లు సంబంధిత The Principal TGSWRS/JC పేరు మీద సమర్పించి సంబంధిత పాఠశాలలు/కళాశాలలలో టెండర్ ఫారములను పొందగలరు.
		Students & Office Stationery టెండర్ ఫారము కొరకు Rs. 5000/- ల్యాబ్ కన్సూమబుల్స్ టెండర్ ఫారము కొరకు Rs. 2000/- మరియు నాన్ తెలుగు అకాడమీ రిఫరెన్స్ టెక్స్ట్ బుక్స్ టెండర్ ఫారము కొరకు Rs. 2000/-DD (SBI Bank only) The Principal TGSWRS/JC Chandur పేరు మీద సమర్పించి చందూర్ గురుకుల పాఠశాల నుండి టెండర్ ఫారములను పొందగలరు.
సీల్డ్ టెండర్ ఫారములు సంబందిత పాఠశాలలో సమర్పించవలసిన సమయం మరియు తేది		14-08-2024, 3 PM లోపు
సీల్డ్ టెండర్ ఫారములు అదనపు కలెక్టర్ గారి కార్యాలయములో తెరిచే తేదీ		16-08-2024, 11 AM

టెండరు నియమ నిబంధనలు మరియు EMD (SBI ONLY) వివరములు ఫారములో పొందుపర్చడమైనది. జిల్లా అదనపు కలెక్టర్/చైర్మన్ గారి ఛాంబర్ నందు టెండర్ దారులు మరియు జిల్లా కొనుగోలు కమిటి సభ్యుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవడను మరియు టెండర్ ఖరారు చెయ్యబడును. టెండర్‌లను రద్దుచేయు మరియు వాయిదా వేయు అధికారం శ్రీ జిల్లా అదనపు కలెక్టర్/చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నల్లగొండ జిల్లా గారికి కలదు.
గమనిక: సీల్డ్ టెండర్లు తెరిచేటప్పుడు మరియు టెండర్ ఖరారు చేసేటపుడు టెండరుదారులను మాత్రమే అనుమతించబడును. ఇతరులకు అనుమతిలేదు.
తేది:06.08.2024
సం/- జిల్లా అదనపు కలెక్టర్/చైర్మన్,
జిల్లా కొనుగోలు కమిటీ, నల్లగొండ జిల్లా.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

● డీసీహెచ్ఎస్ మాతృనాయక్

నకిరేకల్ : ప్రభుత్వాసుపత్రిలో రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న డీసీహెచ్ఎస్ మాతృనాయక్

నకిరేకల్, ఆగస్టు 6 : ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీసీహెచ్ఎస్ మాతృనాయక్ వైద్యులకు సూచించారు. నకిరేకల్ ప్రభుత్వాసుపత్రిలోమంగళవారం హాజరు రిజిస్టరు, రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పారిశుధ్యాన్ని మెరుపర్చాలని, హాస్పిటల్ గేటు ముందున్న గడ్డిని తొలగించి చెట్లు నాటాలని సిబ్బందికి సూచించారు. వైద్యులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ రాంబాబు, వైద్యులు రాజ్‌కుమార్, స్వాతి, సోమ సుశ్రుత, సిబ్బంది పాల్గొన్నారు.

ఎడమకాల్వ పరిధిలో ఉన్న చెరువులన్నీ నింపాలి : సీపీఎం

మిర్యాలగూడ, ఆగస్టు 6: సాగర్ ఎడమ కాల్వ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను సాగర్ నీటితో నింపాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో సుమారు 4వేల చెరువులు ఉన్నాయని, అందులో కేవలం కొన్ని చెరువులే అలుగులు పోస్తున్నాయన్నారు. ఎడమకాల్వ గరిష్ట ప్రవాహం 11వేల క్యూసెక్కులు కాగా ప్రస్తుతం 4,613 క్యూసెక్కులు మాత్రమే వదులుతున్నారని, దాని ఫలితంగా ఎడమ కాల్వ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు నిండే పరిస్థితి లేదన్నారు.ఇప్పటికైనా సాగర్ జలాలు వృథా కాకుండా నీటి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాగిరెడ్డి మంగారెడ్డి, మల్లు గౌతంరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు పంట రుణాల అందజేత

మిర్యాలగూడ, ఆగస్టు 6: మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్ రైతులకు రుణాలను, దీర్ఘకాలిక రుణాలు షీప్ రూ.6 లక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్ పరిధిలో మొత్తం 652 మంది రైతుల రుణమాఫీకి రూ.3,68,06,930కు ప్రభుత్వానికి పంపించగా 406 మందికి రూ.201,60,796 మాఫీ అయిందని, ఇంకా 246 మందికి రుణాలు మాఫీ కావాల్సి ఉందన్నారు. కొత్తగా పంట రుణాలు ఇవ్వడానికి రూ.35 లక్షలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎన్‌డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ అలివేలు, సూపర్‌వైజర్ కరుణాకర్, సంఘం సెక్రటరీ రైతులు ఉన్నారు.

నేడు ద్విచక్ర వాహనాలకు వేలం

● ఎక్సైజ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 6: మిర్యాలగూడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో జప్తు చేసిన ఐదు ద్విచక్ర వాహనాలను మిర్యాలగూడ ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఉదయం 11గంటలకు వేలంలో పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాల కోసం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

వ్యవసాయానికి నీటి మళ్లింపు నిలిపివేత

నర్సింహులగూడెం మేజర్ వద్ద నుంచి అడ్డు తొలగిస్తున్న ఐబీ సిబ్బంది

నిడమనూరు, ఆగస్టు 6 : సాగర్ ఎడమ కాల్వ నీటిని రైతులు సాగు అవసరాలకు మళ్లిస్తున్నారని నమస్తే తెలంగాణలో సోమవారం 'చెరువులు నిండేదెలా' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దాంతో ఉన్నతాధికారులు స్పందించారు. నీటిపారుదల శాఖ ఏఈ ప్రవీణ్ రాజు సోమవారం సిబ్బందితో కలిసి నర్సింహులగూడెం మేజర్‌కు అడ్డు వేసి నీటిని మళ్లిస్తున్న తీరును పరిశీలించి అడ్డును తొలగించి నీటిని క్రమబద్ధీకరించారు. నీటిని నేరుగా చెరువులోకి వెళ్లే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.

క్షతగాత్రుడు మృతి

కట్టంగూర్, ఆగస్టు 6: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. పెన్‌పహాడ్ మండలం అంజిపురం గ్రామానికి చెందిన అనుములపూరి భిక్షం(55) మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో ఓ వ్యక్తి వద్ద బాకీ డబ్బులు వసూలు చేసుకోవడానికి ఈ నెల 3న టీవీఎస్‌పై బయల్దేరాడు. గ్రామ శివారులోని చెరువు అలుగు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు బైక్ కిందపడడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. భిక్షం భార్య పూలమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రామలింగయ్య తెలిపారు.

స